విడిపత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬ | నవంబరు 11 వ తేదీ 1935 సోమవారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౦ | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్ | సంచిక ౫౦

శా శ ౧౮౫౭ శ్రీ యువ సం॥ కార్తీక బ॥ ౧ సోమవారము ౬ ౧౩౪౪ ఫ

ఇటలీసేనలు మకాలినిజయించుట

ట్రైగ్రి రాష్ట్ర మంతయు యిటలీకి వశమగుట

హ జేనులో ఆబిసీనియులు పారిపోవలసి వచ్చుట

చక్రవర్తికి యెదురు తిరిగి వచ్చినవాడే ఆ రాష్ట్రపు గవర్నరు చేయబడుట

ఇటలీ సేనలు ఇరిత్రియా దిక్కున ౧౯౩౫ అక్టోబరు ౨వ తేదినాడు అబిసీనియా సరిహద్దులనుదాటి, ౬వ తేదినాడు అడిగ్రాటు నగరమును, ౭వ తేదినాడు అడోవా నగరమును, ౧౫ వ తేదినాడు అక్సుమునగరమును పట్టుకొనినతర్వాత ౧౫-౨౦ దినములు అయిరిత్రియా సరిహద్దులనుండి అక్సుము, అడిగ్రాటు నగరముల మధ్యనున్న ప్రదేశమున తమవిజయమును, తమపక్షమున ప్రభుత్వవ్యవస్థ జేయుచును ప్రజల విశ్వాసమును సంపాదించుచును, స్థిరము చేసికొనుటకును, మరల క్రొత్తవిజయములకు తగు సన్నాహముల ను గావించుచును ఒక ౧౫-౨౦ దినములు గడిపి తిరిగ దాని అటుపిమ్మట అడోవానగరమునకు ౬౦ మైళ్లదూరమునున్న మకాలినగరమును పట్టుకొను [illegible] ఇటలీసేనలు అక్టోబరు ౨౯వ తేదీ యు [illegible]ండిన విషయమునుకూడ గతసంచికకు పూర్వసంచికలో చెప్పియుంటిమి. అక్టోబరు ౨౯వ తేది మొదలుకొని నవంబరు ౩వ తేదివరకు యిటలీసేనలు ముందుకు నడచుచునె యుండెననియూ, కాని ఒక్క అబిసీనియా సేనకూడ యిటలీ సేనల నెదుర్కొనలేదనియు కూడ అక్కడ తెల్పియుంటిమి.

నవంబరు ౩వ తేదినుండి యీవ్యాసము వ్రాసిననాటికి అనగా నవంబరు ౧౦వ తేదివరకు ఒక వారము రోజులు గడచినవి. ఇట్లురోజులుగడచినవేగాని యిటలీసేనలకు చెప్పుకొనదగిన విజయమేమియు సిద్ధించినట్లు కానరాదు. ఈవారములో గమనించదగిన ఒకవిశేష మేదైనయున్నచో అది యిటలీసేనలు మకాలివైపు సాగుచుండుట నవంబరు ౫వ తేదినుండి అప్రకటచేయబడెను. ఈఆప్రకటను ఉత్తరపు యిరిత్రియాలో యిటలీసేనాధిపతియగు జనరల్ డిబోనో గారిచే యివ్వబడెను. ఆనాటివరకు యిటలీసేనలు యెట్టిఆటంకముగాని లేక చురుకుగా ముందుకునడిచినవి. హాజేను డంగోలియా నగరములను స్వాధీనపరచుకొనెనట, కాని అక్కడినుండి ముందుకుసాగవలయునన్నను బురదప్రదేశముగుటచేతను, వర్షములప్పుడే కురిసి మార్గము అననుకూలమగుటచేతను-రోడ్లనిర్మాణము కొఱకును, ఆహారపదార్థములు మందుసామగ్రి సమగ్రముగ చేర్చుకొనుటకును వ్యవధి అవసరమని తలచబడెను. కావున ముందుకు సాగుట అపబడెను.

ఇటలీసేనలు మొత్తముమీద ఒకలక్ష మంది సైనికులుగలవి మూడుభాగములుగచీలి మకాలివైపు నడచుచుండెనని గతసంచికకు పూర్వసంచికలో చెప్పబడియుండెనుగదా! అందు మొదటిశాఖ జనరల్ శాంటోని అనువారి నాయకత్వమున అడోవానుండి ఆగ్నేయపుదిక్కున నడచుచు మకాలివైపు వచ్చుచుండెను. రెండవదళము జనరల్ బిరోలిగారినాయకత్వమున అడోవానుండి సేరుగా దక్షిణమార్గము ననుసరించి, మకాలివైపు నడచుచుండెను. మూడవ దళము మారస్ గస్సాగారి నాయకత్వమున అడోవానుండి నైరుతిదిక్కున మకాలివైపు నడచుచుండెను. అక్టోబరు ౨౯వ తేదినుండి నవంబరు ౩వ తే [illegible] సేనలు [illegible] మైళ్లు ముందు [illegible]

[illegible] ప్రాంతమును స్వాధీనము గావించుకొనెను. అక్కడి స్త్రీజనులు యిటలీ సేనలకు స్వాగతమిచ్చిరి. నవంబరు ౬వ తేది వేకువ జామున మరల ప్రయాణము ప్రారంభమయ్యెను. ఆ ప్రయాణములో ఆరోజె యిటలీ సేనలు హాజేను, డోలుగెలిఅను రెండునగరములను పట్టుకొనెను. ఇందు రెండవది మకాలికి యీశాన్యపుదిక్కున ౧౭ మైళ్ల దూరములోనుండెను. కాబట్టి మొత్తముమీగ నవంబరు ౬వ తేదికి యిటలీసేనలు మకాలికి ౧౭ మైళ్ల దూరమున నున్నట్లెంచవచ్చును.

నవంబరు ౫వ తేదినాటికి జనరల్ శాంటోనిగారి నాయకత్వమునన్నున్న యిటలీ సైనికదళము మెయిని ప్రాంతమందున్న అడ్డిఖా బాగియను గ్రామమును వశపరచుకొనెను. జనరల్ బిరోలిగారి నాయకత్వమునన్న దళము హాజేను ప్రాంతమందేయుండెను. మూడవదళము మకాలికి ఉత్తరమున ౧౭ మైళ్ల దూరమునన్న అగుల గ్రామమునుచేరెను. ఇట్లు యిటలీ సేనలువచ్చిన హద్దుకును మకాలినగరమునకును మధ్యనుండు ప్రదేశము అగులాసుల్లో లోయలు అనబడు లోయలచే నిండినప్రదేశము. డోంగో లో ప్రాంతమునకు యిటలీసేనలు చేరగనే అక్కడనున్న గ్రామస్థులు స్వాగతమొసగిరని నవంబరు ౫వ తేదినాడు అస్మారనుండి రూటరువార్త పంపబడెను. అనగా నాటి శుక్రవారమునాటికి యిటలీసేనలు మకాలి ప్రవేశించగలవని కొందరు సైనికాధికారులు తలచుచుండిరి.

అబిసీనియుల విజయము

నవంబరు ౭వ తేదినాటికి యిటలీసేనలు మకాలికి ౧౫ మైళ్లదూరములో నుండెను. కాని ముందుగా ఒకదళము మారస్ గస్సాగారి నాయకత్వమున ౫వ తేదిరాత్రి యే మకాలినగరము ప్రవేశించెను. అబిసీనియులు ఊరకున్నట్లుండి హఠాత్తుగ మారస్ గస్సాగారి సేనలపైబడి ప్రాణముల దక్కించుకొను శాశతో వారిపోవు పరిస్థితికి దెచ్చిరి. మారస్ గస్సాగారు ఆ సేనలతో వెనుకకుమరలి యిటలీసేనలలో ప్రధానదళము నుండుచోటికి చేరుకొనిరి. ఇట్లు తప్పించుకొని కల్లెవారుపోగా నలుగురిని అబిసీనియులు [illegible] చిక్కించుకొనిరి, యీ సంఘటనలో అబిసీనియా సైనికులలో యిరువురికి గాయములుతగిలెను—వారిరువురు మరణించిరి. ఇటలీసేనలు మకాలినగరమునుండి వెడలిపోగానే, అబిసీనియా సేనలు నగరమును వశపరచుకొనెను.

అబిసీనియుల అపజయము

ఇటలీసేనలకు నవంబరు ౫వ తేదివరకు అబిసీనియులతో సంఘర్షణ జరుగనేలేదు. కొట్టి మకాలిదాడికై యిటలీసేనలు బయలుదేరిన తర్వాత వాటికి అబిసీనియా సేనలతో జరిగిన మొదటి సంఘర్షణ ౫వ తేదినాడు రాత్రి ౧౧ ఘంటలప్పుడు మారస్ గస్సాగారుమకాలిప్రవేశించి అనుభవించినదే. ఇదిగాక రెండవ సంఘర్షణము నవంబరు ౭వ తేదినాడు జరిగినది. ఇటలీ సైనికోద్యోగులిరువురును, అస్కారీలు ౧౦మందియు అందు గాయపడిరి. అస్కారీసైనికులిరువురు మరణించిరి మొత్తముమీద ఘోరముగు ద్వంద్వయుద్ధము జరిగినపిమ్మట అబిసీనియా సైనికులు పారిపోయిరట.

మరియొక్క సంఘర్షణ

మకాలికి ౧౦ మైళ్లదూరమునతూర్పుదిక్కునన్న అగుల అను గ్రామమును వశపరచుకొనుటకై ఇటలీసేనలు ప్రయత్నించెనని అస్మారలో రూటరుకు నవంబరు ౭వ తేది తెలిసెను అబిసీనియు లెదిరించిరో లేదో తెలియదు. నవంబరు ౭వ తేది మధ్యాహ్నము యిటలీసేనలు మకాలికి ౧౨ మైళ్లదూరమునన్నున్న కొండలలో విడిసెను. ఆకొండలను స్వాధీనపరచుకొనినట్లు అస్మారనుండి ౭వ తేది మధ్యాహ్నము పంపబడిన రూటరువార్త తెల్పుచుండె ఆదేరోజు అడిస్ అబాబానుండి పంపబడిన రూటరువార్త అంతకుముందురోజు అనగా ౬వ తేది రాత్రి అబిసీనియా పక్షమున రాస్ కాసా, మరియు రాస్ సీయుం గార్ల సేనలకుచేరిన కొన్ని ట్రైగ్రిజాతుల దళములు యిటలీసేనల నెదిరించి కొండల ప్రాంతమునుండి తరిమివేసినట్లు తెల్పుచున్నది, తెల్లవారువరకు ఆ అబిసీనియా సైనికులు తిరిగి వెనుకకు మరలివచ్చిరట ఇదిగాక రాత్రి వేళలందే యిటలీసైనికుల నెదిరించవలయునని అబిసీనియులు సంకల్పించుకొనినట్లున్నది. ఇట్లే ఊహించవచ్చును. ఏలయన అబిసీనియా సైనికులు రుపాకులను [illegible]మట యందు గట్టివారుకారు. వారు ద్వంద్వయుద్ధములలో నిపుణులు. కావున ద్వంద్వ యుద్ధము లువచ్చునట్లు పరిస్థితులను మార్పుటకు వారు యత్నములుచేయుచుందురు. అట్టి పరిస్థితులు రాగానే బాకు, బల్లెము, కత్తి వీటిని చురుకుగా ప్రయోగించి శత్రు సేనలను చీల్చెదరు. ఇటలీ సైనికులు ఒంటరిగ కనబడినప్పుడు మాత్రము హఠాత్తుగ వారలపైబడి చంపివేయుచున్నారట. ఇగాకను యిటలీసేనలు మకాలికి ౧౦ మైళ్లదూరమున కొండలపై విడిసియున్నప్పుడు ౭వ తేది రాత్రివేళ అబిసీనియా సేనలువాటిని తరిమివేసినది నిజమో, లేక ౭ వ తేది మధ్యాహ్నము యిటలీసేన ఆకొండల ప్రాంతమును వశపరచుకొనినది నిజమో, లేక వరుసగా రెండును నిజమో రూఢిగా తెలియుటలేదు.

ఉత్తరమున యిటలీకి లాభము

సముద్ర మట్టమునకు ౯౦౦౦ అడుగుల యెత్తునన్నున్న ఆకొండలప్రాంతము యిటలీవారికి స్వాధీనమైనమాట నిజమైనచో యిప్పటికి అబిసీనియాలో ఉత్తరభాగమునందు మకాలినగరమునకును, సెవానదికిని ఉత్తరమున ఇరిత్రియాసరిహద్దువరకుగల ౭౦౦౦ చదరపుమైళ్ల ప్రదేశము స్వాధీనమైనట్లే. యిటలీసేనలు నవంబరు ౭వ తేది ఉదయమున మకాలి ప్రవేశించునని అనుకొనుచున్నట్లు పై తెల్పబడిన అస్మారవార్తయే వాకొనుచున్నది. ఇకొ దక్షిణభాగమునందు అనగా యిటలీవారి సోమాలీలాండువైపు జయింపబడిన ప్రదేశమునంతయు కలుపుకొని మొత్తముమీద యిటలీకి ౧౫౦౦౦ చదరపుమైళ్ల ప్రదేశము అబిసీనియాలో లభించినట్లు ఇటలీ అధికారులనుచున్నారని రోమునుండి నవంబరు ౭వ తేది వెడలినవార్త తెల్పుచున్నది. మకాలి నగరమైనచో అబిసీనియా రాజ్యములో మూడవభాగము యిటలీకి వశమైనట్లగునని యిండియాపై అంచనా వేయుచున్నారు.

మరల వర్షము

ఇట్లుండగ నవంబరు ౭ వ తేదినాడు ఇటలీ సైనికులు మార్గమధ్యమున తడిపివేసిన వర్షములు మరల కురియుచున్నవని ౭వ తేదినాటి అడిస్ అబాబావార్త తెల్పుచున్నది. మంటి యిటలీసేనలు ౭వ తేది మకాలి ప్రవేశించుటకిదియొక ఆటంకము కావచ్చును. ముందేమిజరుగునో చూడవలసియున్నది. ఒకవేళ మకాలినగరమో యిటలీకి స్వాధీనమగునో సైనికులు వెనుకకుపోయి మరల ఆనగరమును మొదట ప్రవేశించుగౌరవము రాస్ గస్సాగారికే యీయదలచియున్నట్లు తెలియుచున్నది. ఇది యుక్తిగల ఆలోచనయే

విశ్వాస ఘాతకులు

రాస్ గస్సాగారు అబిసీనియా చక్రవర్తిగారి అల్లుడు. అతడు చక్రవర్తికి తిరుగబడి తనయనుచరులతోడ ఇటలీపక్షము చేరినవాడు. మకాలినగరమున ఇతడు నలుపదివేల సైనికులను సమకూర్చుకొని నిత్యము నిశ్చయించుకొనియున్నాడు ఇతడు యిటలీపక్షము చేరినట్లు చక్రవర్తికి తెలియగనే, అతని తలనతెకి తెచ్చియిచ్చువారికి ఒకలక్ష రూపాయలు బహుమతిగ నిత్తుమని అబిసీనియా ప్రభుత్వమువారు ప్రకటించినట్లు నవంబరు ౧వ తేదినాటి లండను నగరవార్త [illegible]

౧౦వపేజి చూడుడు

కార్పొరేషను ఆరోగ్యోపసంఘము

హాల్కాదాల్ పరిశీలన

హైద్రాబాదు నగరములోని హాల్కాదాల్ లోని, సారిశుధ్యమును, జూచుటకై ఒక హెల్తు సబ్ కమిటీ ౨౫ వ తేది ఆదివారం ప్రాతఃకాల ౭౪ గంటలకు రాజా ధన్రాజ గీర్జిగారి బంగ్లా ఎదుటనుండి తొరా ప్రారంభించును.

జూబిలీ ప్రదర్శనల కాలము

౨౧ రజబునాటి, ప్రభువుగారి ఫర్మానుప్రకారం, ఈక్రింది విధమున, జూబిలీ ప్రదర్శన ములకాలము నిర్ణయింపబడినది.

జూబిలీ ప్రదర్శనములు ఒక నెలవరకుండవలయును. అసలీకంపెనీలతో, ప్రదర్శకులతో ౪౦ దినముల ఒడంబడిక చేసికొనబడెను, కాని, పై పరిగోడలు పురోద్యానవనపు అవతలిభాగమున వారి ప్రదర్శనలు జరుగవచ్చును కాని, జూబిలీకి అప్పుడు వాటితో సంబంధముండదు. జూబిలీ ప్రదర్శనమానము, ౨౮ ఫిబ్రవరి ౧౯౩౬ తో ప్రారంభమై ౨౮ మార్చి ౧౯౩౬ కు అంతమగును.

ఉద్యోగ విషయములు

౧ వ తేదీ ౧౧౪ గంటలకు మౌ. గులాం మహమూదు ఖురేషీగారు, మిస్టర్ ఫరోచామం చి. సైదవిని, స్థిరముగా స్వీకరించిరి. క్రొత్త పాత నాజరులకు, అబ్కారి ఉద్యోగులు, పుష్పమాలాలంకృతులజేయ, ఛాయాచిత్రము తీయబడెను. అంత భరూచాగారు, కరస్పర్శన జేయుచు, జాయరు మోతమిదిమాలు పదవి స్వీకరించుటకు వెళ్లిరి.

* * * *

భరూచాగారు ౧ వ తేదీ, జాయరు మోతెమదిమాలు పదవిని స్వీకరించిరి.

రాకపోకలు

భూమ్యాదాయశాఖ మంత్రియగు, మిస్టర్. టి. జె. టాస్కరు, ౬ వ తేది ఫ.న నల్లగొండకు తొరపై పోవుచున్నారు

* * * *

మౌ. వసులొంఖాజా సా॥ సదరుమహాసబు హర్కారాలీ, తన పర్సనల్ స్టాఫుతో నల్లగొండజిల్లాకు దొరాపై పోయినారు. వీరిస్థానమున, రాయె శంకరపర్షాదు బాహదుర్ సదరు మహాసబుగారు, నిగ్రానుకారుగా నుండురు.

* * *

భారతదేశపు బ్రిగేడియర్ జనరల్, మిలిటరీ అద్వయజరు అండ్ చీఫ్ అగు మల్సాగారు, ఈ వారములో హైద్రాబాదుకు రానున్నారు.

అనాథులకు సహాయము

నవాబు బాపుదుయార్జంగు బహాదరు, జాగీర్దారుగారు, తన బిడ్డపెండ్లి సందర్భమున, అనీసుల్గుర్బా అనాథాలయమునకు, ౫౦౦ రూపాయలు దానముజేసిరి.

గ్యార్బాగులో విందు

౨౬ తేదిరాత్రి గ్యార్బాగులో, రాజా ధన్రాజగీర్జి, రాజా నర్సింగు గీర్జిగార్ల తరఫునుండి, సర్. తేజబహాదరు సప్రూగారికి విందొసగబడెను. అందు, గొప్ప అధికారులును, న్యాయవాదులును, తదితర ముఖ్యులును, పాల్గొనిరి.

సనాతన భజనపద్ధతి రద్దుచేయబడినది

ఓంకార బాలభక్త సమాజము నవీన కార్యక్రమపద్ధతి నిర్ణయించిరి

ఖద్దరు ధారణ, పత్రికల పఠనము, వ్యాయామము

(విలేఖరి)

జోగిపేట యువకార్తిక శు॥ ౫

పైపేరుతో భజన సంఘమును స్థాపించి ఇంతవరకు మూడు వత్సరములైనను సనాతన మాధ్వాచారరీత్యా ప్రతి సోమవారము నిద్రాభంగము చే దేహము కృశించుమంత బాలకృ కీర్తనల చిలుకపలుకులవలె గానముజేయుచు కృష్ణభక్తిని ప్రకటింపుచు ముక్తి బొందుదుమను దుర్భ్రమతో తలనొప్పిలేచునంత జయధ్వాన కేకలు మిన్నుముట్ట ప్రసాదము స్వీకరించి తృప్తి జెందడమేకాని మరెట్టి లాభములేకయుండెను.

మొన్న భాద్రపద శు॥ గణేశోత్సవ సందర్భమున, రాజశ్రీ కదమ్ శంకరయ్యాగారి యాధిపత్యమున క్రొత్త వీంచబు జరిగి, సభ్యుల విజ్ఞాన సంపాదనార్థము ఈదిగువ కార్యక్రమము నేర్పుపరచి, ఆచరణకు పెట్టిరి.

ప్రతివారము భజన కాలపరిమితిని తగ్గించి, ప్రతిసభ్యుడు రాట్నముపై కొన్నిగంటలు నూలు దీయుట, పత్రికలలోని వార్తలు విజ్ఞానదాయకములగు వ్యాసములు చదివి వినిపించుట, సభలు మహావేశములందు ప్రతిసభ్యుడు గాంధి టోపియేగాక, ఎల్లప్పుడు శుద్ధ ఖద్దరు ధరించుట, శరీరారోగ్యమునకై వ్యాయామము మొనర్చుట మొదలగునవి నిర్ణయింపబడెను. సమాజ వ్యయములకై ప్రతి సభ్యుడు మాసమునకు రెండణాలు చందా చెల్లించుటయేగాక సంఘములోని కొందరు యువకుల సహాయ్యమున గోలకొండ, కృష్ణా ఆంధ్రభూమి, ప్రజామిత్ర మొదలగు పత్రికలు సమాజము పేర తెప్పించుచున్నవి.

స్థానిక జోగినాద గ్రంథాలయమునకు, సమాజమువారు స్థానిక ప్రముఖులు కొందరు. సహాయముచేయుటకు ఉత్సాహవంతులుగానున్నారు.

గోల్కొండ టాయిలెటు, గుడ్డల సబ్బులవరుస.

గోల్కొండ టాయిలెటుసబ్బు—ముఖవర్చస్సు

గోల్కొండ గుడ్డలసబ్బు—మిాగుడ్డలకు.

ఇవి బజారులోని చౌకసబ్బులకంటె ఉత్తమమైనవి. ఎందుకనగా వాటిలో యెక్కువ నాణ్యమైన వస్తువులు చేరియున్నవి.

ఇవి మంచిసబ్బులలో ఉత్తమమైనవి. ఎందుకనగా అవి గుణములో సమానమయ్యు ఖరీదులో చౌక.

మీరు గోల్కొండ సబ్బులను కొనునప్పుడు స్వదేశాభిమానము ప్రోత్సహించుటయేకాక మీడబ్బుకు ఉత్తమమైన విలువగలవాటిని పొందుచున్నారు

అంతటను అమ్మబడుచున్నవి.

ది హైదరాబాదు సోపు ఫ్యాక్టరీ

ముషీరాబాదు.

ఇంగ్లీషు తెలుగు పారిభాషిక నిఘంటువు

మద్రాసు టెక్స్టుబుక్కు కమిటీవారిచే గ్రంథాలయములందుంచుట కామోదింపబడినది. రాజకీయార్థిక న్యాయశాస్త్ర వ్యవహారములకు, ప్రకృతిశాస్త్రములకు సంబంధించిన సాంకేతికపదములు అర్థములుగల విజ్ఞానకోశము 530 పుటలు. వెల 2—8—0

[2] అధినివేశ స్వరాజ్యము [డొమినియన్ స్టేటస్] ,, 0—12—0

[3] సహకార వస్తునిలయోద్యమము ,, 1—0—0

వలయువారు,

నల్లి వెంకటశివరావు, బి. ఏ., బి. ఎల్.,
బెజవాడ. అని వ్రాయవలెను.

ఔరంగాబాదు, పురపాలక సంఘ ప్రారంభోత్సవము.

ఈవత్సరము, ఔరంగాబాదులో పురపాలకసంఘస్థాపనమేగాక ప్రారంభముగూడా జరిగినది. ఇదివరకు అక్కడ లోకల్ఫండుబోర్డు ఉండెను. అందు, ౭ గురు ప్రభుత్వాధికారులును, ౭ గురు ప్రభుత్వేతరులును ఉండిరి. ఇప్పుడు మాత్రము, పురవాసుల చేతిలో ఒడినది. ఇదట నేగాక రాజ్యమంతట జిల్లాముఖ్యస్థానమందును, పురపాలక అధికారము, పురవాసులకే ఇవ్వబడినది. సందర్భవశమున, నగరాధికారుల మహాసభకు, సూబాఔరంగాబాదు అవ్వలు తాలూకాదారు గార్లును. ఆజిల్లాలోని తహసీల్దారు గార్లును. వచ్చియుండిరి. వీరిరాక పురపాలక ప్రారంభోత్సవమును మరింత విజయవంతము గావించినది.

౫½ గంటలకు, నవాబు షఖురయార్జంగు సూబేదారుగారి యాధ్యక్షతక్రింద సభాకార్యక్రమము ప్రారంభింపబడెను. అధ్యక్షుడుపన్యసించుచు, ప్రభువుగారు నగరవాసులహక్కులను ప్రసాదించినందులకు, మనమెంతో కృతజ్ఞులమై యుండవలయుననిరి. అంత అవ్వలు తాలూకాదారుగారు, మౌ. గులాం అహమదు ఖాన్ గారు, తమసంతోషమును వెలిబుచ్చుచు, ఇంచు వేల ఔరంగాబాదు పురవాసులలో ఎందరో వృద్ధులు, బంగవికలులు కష్టపడుచున్నారు. ఇపుడువారిభారము మనపైబడినది, పురపాలకసంఘసభ్యులువారి హక్కులనురక్షించుటవిధి వారు, పరమేశ్వరునిముందు, ఉత్తరవాదులుకాగలరు. మొత్తానికి ప్రతిసభ్యుడు తనవిధిని నెరవేర్పవలయునని ప్రబోధించిరి. తర్వాత, లోకలుబోర్డు చేసిన కృషిని వెల్లడించుచు, స్థానిక ఆదాయమును, ఔరంగాబాదు నగరములోనే ప్రజాహితకార్యములపై వినియోగింపవలయునని, మ. ముస్తఫాసక్ ఖాన్ వకీలుగారు జెప్పినతర్వాత, ఎన్నికలుజరుపబడెను.

౨. సహాధికారులు, ౮. ప్రభుత్వాధికారులు సభ్యులుగను,౧౫ప్రభుత్వేతరసభ్యులుగను,ఇపుడు అక్కడి పురపాలక సంఘములో నున్నారు

సంఘప్రారంభ సంతోషమున అవ్వలుతాలూకాదారుగారు, సభ్యులందరికి విందొసగిరి. ఇందు అధికారేతరులు పెక్కురుండిరి.

గోలకొండ పత్రికా కార్యాలయమున వెలకు దొరకు గ్రంథములు

తగ్గింపు ధరలు

గోలకొండ కవుల సంచిక	
పత్రిక చందాదారులకు	1-0-0
ఇతరులకు	2-0-0
ఉచ్ఛలవిషాద నాటకము	0-10-0
సంఘోద్ధరణ	0-6-0
కృష్ణార్జునసంవాదము (గిరీషాఖ్యానము)	0-4-0
సుధాలహరి	0-2-0
కృష్ణాలహరి	0-2-0
కాల్లు ఖురాలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరునోట్లురసీదులతోసహా 100కి	2-0-0

దక్కన్ మానవ సేవా సమితి

సికింద్రాబాదు

సికింద్రాబాదు, హైదరాబాదు పట్టణములయందు బహుళసంస్థలు ప్రజోపయోగి కార్యములందు మిగుల యుత్సాహముతోఁ గార్యములందు వెనుకంజ యిడక నొనర్చుచున్నవి. కాని, పైసమితి కేవల ప్రజాసేవా కార్యములయందెంత పట్టుదల యుత్సాహముతోఁ బని కావించుచున్న, యజ్ఞ సాఫల్యము, ఒయుంత్రాకము సిల్కియున్నదో తత్కార్యదీక్షయు తెలియంగనిది కాదు. ఎఱుకల బాలురకు పాఠశాలను, ఒక్కటనుండు స్థాపించియున్నప్పటికిని, దుర్భరమరంతమూషి తమును మహాకలుష పాపాంబును వ్యభిచారకళంకితమునగు వేశ్యావృత్తిని దొలగింపవలెనన్న ప్రయత్నము, హింసనుమాన్పు సత్త్వమార్గధర్మంబగు నహింసా ప్రవృత్తిని ప్రజలయందు బాలికల్ప నొసఁగు ప్రచారము, అనాథప్రేతసంస్కారము బీదహరిజనబాలురకు విద్యార్థివేతనములు మొదలైన ప్రజాహితకార్యములందే బాల్గొని యుంతేకాక సికింద్రాబాదు హైదరాబాదు పౌరుల అభినానుల కెంతయో పాత్రమై యుత్తమ ప్రజాసంస్థయై యుండుట కాలవిదితమనుట అతిశయోక్తిగాఁజాలదు. ఈ త్సరమువార్షాడి సోదరుల సహాయము చే ఇంగ ణీకృతోత్సాహముతో నహింసా ప్రచారము సికింద్రాబాదు, బొల్లారం, తిరుమల్గిరి, ఆసఫ్ గ్రామము, మల్కాజిగిరి, పిక్కటు, సికతోట టిల్లరి త్యాదిపరిసర గ్రామములయందుఁగూడ ప్రచారము గావించియున్నది. తిరుమల్గిరి, మల్కాజిగిరి, ఆసఫ్ గ్రామములయందు బుర్గగిను తదితర గ్రామములయందు నేకులంది యోతప్ప నితరులందరు ప్రచారముల్లను ద్భోధితులై యహింసావ్రతము నవలంబించియున్నారు.

సమితి స్థాపనోద్దేశములలో కొకటగు కొందరు ల సంస్కరణమునకుఁ బ్రత్యేకవర్గము నేర్పఱచి పని గావించుచు దినదినాభివృద్ధి నొందుచున్నది, ఆల్లో పిక్కటునందుగల యెఱుకల దిశాలను ఎఱుకలకై నూతనముగా నేర్పఱుపఁబడిన ఫిగర్ పురమునందు స్థానిక పాలకులొసంగిన గ్రాంటుతో సివర్ పురపు కమిటివారు నిర్వహింప నిశ్చయించుకొని సమితికడనుండి తీసికొనియున్నారు. సమితి యెఱుకల పాఠశాల భవననిర్మాణమునకై సనూలు చేసిన నిధిని గు. ౨౦౦ నాలుగునందల రూపాయిలను తత్కమిటీ వారికి పాఠశాల భవన నిర్మాణము నకై యిచ్చియున్నది. సమితి కార్యములు యింకను బెక్కులున్నను, సమితిసభ్యులలోఁ గొందరు ఎఱుకల పాఠశాల కాలకర్యో సమితి యేర్పడినదని, తత్పాఠశాల ప్రస్తుతము సమితిసహాయ మగపరము లేకనే నడుపఁబడుచుండుట చే సమితియందుట యుక్త గను గాదని యొకదురూహను గలిగియున్నారు. తదనుగుణముగా స్థాపకులలోఁ గొందరును - కార్యనిర్వాహకులలోఁ గొందరు - సభ్యులలోఁ గొందరును సమితికి చందాలనొసంగుటను విరమించుకొని సభ్యత్వమును చాలించుకున్నారు, వీరిలో ముఖ్యులు శ్రీయుతులు శ్యామరావు బచ్చుపీకన్న, యస్. రామస్వామి, పి. అంజయ్యగుప్తగారు ముఖ్యులు, స్థాపకులు, కార్యనిర్వాహకులు నగువీరిని బురస్కరించుకొని తెకన్ద్రదుతీమార్గమునే నవలంబించియున్నారు. గతరెండువత్సరములనుండి యుక్తిక్తసహరిపితులలోనే దొట్లో హరిజనబాలుర కొసంగు విద్యార్థి వేతనములమాత్రమేఁ దోసివేయక - అనాథప్రేతసంస్కారము వీదక - అహింసాప్రచారములను సఫలక కాలమునుగడుపుచున్నది శ్రీయుతులు శ్యామరావుగారు, యస్. రామస్వామిగారు, పి. అంజయ్యగారు తమసభ్యత్వము మానుకున్నను సమితియొనర్పు అహింసాది ప్రచారములయందుఁ బాల్గొని ప్రజాసేవ యొనర్చుచునే యున్నారు. వారికి నెంతయు కృతజ్ఞులను. మొత్తమునకు సభ్యులలో కొందరు స్వాభిమానమెన్న సేవాసమితిని అనాథాశ్రమమునకు కలిపి వేయవలయునను, సంచలనము గలిగియున్నది. అనాథాశ్రమ కార్యంబులకును సమితి కార్యంబులకు తారతమ్యము గలదు. అనాథాశ్రమము Disabled house కేవల యనాథుల పోషించుటకేర్పడినది సమితియో, ప్రజాసేవకుల యు సమస్తకార్యము లందుఁ దోడ్పడనున్నది, సమితి తనయార్థికశక్తిని బురస్కరించుకొని తన కార్యములతోఁ బాటు యనాథాశ్రమ కార్యంబులకుఁగూడ తోడ్పడుటకవకాశముగలదు గాని అనాథాశ్రమము Dis abled house సమితి కార్యముల పట్లసానుభూతిఁ జూపలేదు సభ్యులలోఁగలుగు నీప్రచారమువలన సభ్యులైన్న నీసంస్థనురూపుమాప నూహించినవే కొందపకాశము లేమి చందాలనిచ్చుట మానివేసియున్నారు, సమితిస్థితి తనంతట తానే వెరసించుకొను స్థితిసంప్రాప్తించుచున్నది ప్రజలయాదరాభిమానములు తత్సంస్థయొనర్పు కార్యముల పైనుండవలయును. సభ్యులలోఁ గొందరు కార్యదర్శి సమితియొక్క రిపోర్టునుఅనగా సాంవత్సరిక నివేదికను బ్రచురించలేదని నుడువుచున్నట్లు శ్రీయుత శ్యామరావుగారు చెప్పియున్నారు. వాస్తవమే - సభ్యులనియుండవచ్చును ఏసభ్యులట్టనిరి ఇప్పటికిని సమితియందావిరాభిమానములతో చందాలిచ్చుచున్న సభ్యులా? లేక మానుకొనినసభ్యులా? కార్యదర్శి ఎటింగియున్న సభ్యులయూనాపయున్నా కార్యదర్శి నేల యడుగకూడదు - కార్యదర్శి యేమనితన నివేదికను బ్రచురించును. సమితియొనర్పు ప్రజాసేవ యంతయు నెఱింగినదే - అట్లయిన నివేదికను బ్రచురించు ఆవశ్యకత కార్యదర్శియందుఁగలదు కాని నేటి యాంక్ష కమరవస్థను బురస్కరించుకొనిరి. రిపోర్టు ప్రచురించుటకుఁ దగినవసతిలేకఁ బ్రచురింపలేదు అచిరకాలములోనే గతవత్సరముల కార్యనివేదికను ప్రచురింతును. ఇంతటిమహోపకరమునందు వారాయుత్సాహము పట్లసానుభూతిఁజూపుచునందరిపోరను ధైర్యమే నాకార్యమునకు త్సాహజనకము. పౌరమహాశయులు నాకుఁజేదోడువాదోడుగ మాకార్యముల సర్వతోముఖముగ సాగునట్లు సాయపడుదురుగాక నూతనముగ దేవాలయముల నెలకొల్పుటకంటె శిథిలావస్థలోనున్న దేవాలయములఁ బునరుద్ధరించుట శతసహస్రాధిక ఫలంబునొసఁగునని విజ్ఞులు చాటుచున్నారు కావున నూతనసంస్థలు నెలకొల్పి పాటుపడుటకంటె యున్నసంస్థను పోషించుట ముఖ్యము

దక్కన్ మానవసేవా సమితి కార్యాలయము
సికింద్రాబాదు. ౨౮-౧౧-౩౫

ఎ. వి. దత్తాత్రేయశర్మ
గా. కార్యదర్శి.

గోలకొండ పత్రిక

యువ సం॥ కార్తీక బ॥ ౨

సోమవారము

కోర్టాఫ్‌వార్డ్సు నివేదిక ౧౩౪౩ ఫ.

ప్రభుత్వమువారి అధికారాలనా శాఖలలో కోర్టాఫువార్డ్సు శాఖయొకటి. దీని వార్షిక నివేదికను విమర్శనార్థము పంపినందున ప్రకటన శాఖవారికిని, మ. ప. వ. ప్రభుత్వము వారికిని, ఆశాఖకును కృతజ్ఞత గనబరచుచున్నాము.

౧౩౪౩ ఫ నివేదిక ౧౩౪౪ ఫసలీ ముగియులోపల వెలువడుట ఉత్తమపక్షము కాని యింతకన్న ఆలస్యముగ వచ్చిన నివేదికలుండ ఈనివేదిక చాల నయమే.

చిన్న వయస్కులగునట్టియు, మతి స్థిమితములేనట్టియు ప్రజలయొక్క ఆస్తులనుకాపాడి వారివారికి పెద్దవారైన పిమ్మటగాని, మతి సరిగా వచ్చినతరువాతగాని అప్పజెప్పుటకర్తవ్యముగాగల శాఖయే ఈ కోర్టాఫువార్డ్సు శాఖ. ఇది మాల్గుజారిశాఖలోని యొక ఉపశాఖకావున దీనికి మంత్రి మాల్గుజారీ మంత్రియే.

ఎస్టేట్లసంఖ్య

ఈశాఖ యాజమాన్యమున నివేదిక వత్సరాంతమున నుండిన ఎస్టేట్లసంఖ్య యొక్క వివరము క్రింద చూపబడినవి

ఎస్టేట్లస్వభావము	సంఖ్య
జాగీర్లు	౯౧
మక్తాలు	౨
రుసుములు	౧
పట్టాలు	౨
సంస్థానములు	౨
మొత్తము	౯౮

౧౩౪౩ ఫ. ఆరంభమున ౯౪ ఎస్టేట్లుండెను వానిలో ౭ సంవత్సరములోపల యజమానులకప్పగించబడినవి. ఒకటి క్రొత్తగా ప్రభుత్వమువారు తమవశము లోనికి తీసికొనిరి. ఇప్పుడున్నవి ౯౮ ఎస్టేట్లు; ౪౨౬ గ్రామములు. వీనిలో ౪౨౧ గ్రామములలో బందోబస్తులు జరుగుచున్నవి.

అప్పగించబడినవి

సంవత్సరములో అప్పగించబడిన ఎస్టేట్లు (౧) అమరచింత (ఆత్మకూరు), (౨) గురుగుంట సంస్థానములు, (౩) బాజీరావు (౪) కల్యాణరావు (౫) గణపతిరావు (౬) ఇస్మాయిల్ అలీఖాన్ (౭) జవహరలీగార్ల ఎస్టేట్లు.

వసూళ్లు, వ్యయములు

నివేదిక సంవత్సరములో ఎస్టేట్లనుండి రావలసినపైకము మొత్తము ౨౮ లక్షల ౬౭ వేల ౨౯౫, వెనుకటిబాకీలు ౧౫ లక్షల ౨౫ వేల ౭౭౫ రు. మొత్తము, దాదాపు ౩౭ లక్షలు. దీనిలో సుమారు ౨౦ లక్షలు వసూలైనవి ౧ లక్ష బాకీ వసూలుకానిది కొట్టివేయబడినవి. కనుక సుమారు ౧౬ లక్షలు యింకను వసూలుకావలసిన పైకముకలదు. మొత్తము మీద నూటికి ౫౭ చొప్పున వసూళ్లు. కాలమాన స్థితి బాగుగ లేనందున ౩ లక్షల ౯౯ వేల కైచిల్లర మాఫీ యియ్యబడినది. మొత్తము వ్యయములు రు. ౧౯ లక్షల ౬౦ వేల ౧౫౨. నిలవ ధనముకల ఎస్టేట్లు రెండు (౧) వనపర్తి రు. ౪,౯౮,౧౬౪, (౨) నూరియార్‌జంగు రు.౯౭,౧౦౩. తక్కినఎస్టేట్లు చిల్లరవి మొత్తమునిలవ ౧౦ లక్షలకంటె మించియున్నది. "ఈ ద్రవ్యములలో కొంతభాగము లాభప్రదముగ వడ్డీకి వేయబడును. (Steps will be taken to invest part of the amounts in profitable securities) అని నివేదికలో కలదు. (పుట ౬) (పు ట ౩౯ లో ౫ సంఖ్య గల పట్టీకయున్నది. దానిప్రకారము ౧౩౪౩ ఫ. చివరకు వడ్డీకి వేయబడియున్న మొత్తము రు. ౬౩౬,౨౧. కొంతధనముతో ఇండ్లుకొనిరట. ఏటిపెలువ దాదాపు ౧ లక్ష ౨౦ వేలున్నది. అట్లైనను చాల మొత్తము వడ్డీకి వేయక నిలవయుంచబడినట్లు కాన్పించును. అందునకు కారణములు కానబడవు.

రెండవకొలనిధి

నిగరాని చేసినందునకు ప్రతిఫలము (Supervision charges) క్రింద ప్రభుత్వమువారు నివేదిక వత్సరమున వసూలుచేసికొనిన పైకము రూపాయకు రెండణాలచొప్పున ౨ లక్షల ౮౪ వేల పైచిల్లరయైనది. ఈనిధిలో సంవత్సరారంభమున మిగిలియుండిన నిలవకూడ కొంతయుండెను మొత్తముమీద సంవత్సరాంతమున నుండిన ఈనిధిలోని నిలవ సుమారు ౨ లక్షల ౭౫ వేలరూపాయలు బ్రిటిషు గవర్నమెంటువారి అప్పుపత్రములరూపమున వడ్డీకివేయబడియుండెను.

నోట్లు మొదలైనవి

నివేదికవత్సరమున నోట్లు మొదలగువానికై అయినవ్యయము ౧ లక్ష ౭౦ వేల పైచిల్లర. సైన్యవ్యయము ౭౧ వేల యిచిల్లర

విద్యాభివృద్ధి

నివేదికవత్సరారంభమున అన్ని ఎస్టేట్లలోకలిసి పాఠశాలలసంఖ్య ౬౮ వీనిలో ౩౩ ఎస్టేట్లఖర్చులతో నడుపబడినవి. ౪౯ విద్యాసంఘము (Educational Society) వలన నడుపబడినవి. విద్యార్థులసంఖ్య ౩౯౮౧. (ఎస్టేట్ల పాఠశాలలో ౧౯౨౨ మంది సంఘపాఠశాలలలో ౧౧౫౯) మొత్తములో దాదాపు సగముపాఠశాలలందు దాదాపు సగము విద్యార్థులకు విద్యాదానము చేయుచున్న ఈ విద్యాసంఘము (Educational Society) ఎప్పటిదో, దాని కార్యనిర్వాహకులెవరో నివేదికయందు కానరాదు. తమ పేరునైన బయటపెట్టక ఇంత గుప్తముగా ఎస్టేట్లలో విద్యాదానము చేయుచున్న సంఘముయొక్క సేవ ప్రశంసార్హము. ప్రభుత్వమువారీ సంఘము పేరు ప్రకటించుట బాగుగానుండెడిది! ఈసంఘమునకు నివేదికవత్సరమున రు ౪౪౫౧ లు ఈ శాఖవారొసగిరికనుక వారికి సంఘమువారి పేరు మొదలగువివరములు తెలిసియేయుండవలెను. ఈ సంఘము వారు ౨౪ రాత్రిపాఠశాలల నడపెరట. వానిలో ౫౩౫ గురు విద్యార్థులు చదివిరి. ఇది శ్లాఘాపాత్రము.

స్త్రీ విద్య

బాలికాపాఠశాలలసంఖ్య మొత్తము ౯. వీనిలో ౨ ఎస్టేట్లవి, ౭ విద్యాసంఘమువి! ఈవిషయమునకూడ ప్రశంసనీయమగుసేవ సీసంఘము చాకొనర్చెరి.

జాగీరుదార్ల బాలురచదువు

వీరు విఖ్యాతమగుజాగీరుదార్ల కాలేజీయందు చదువుచున్నారు

వైద్యశాఖ వ్యయము

సుమారు ౧౭ వేలరూపాయలు వనపర్తి, చితాపురము, కల్యాణిఅనుమూడు సంస్థానములఆదాయమునుండి వ్యయము చేయబడినది. ౯౯౭ బాలబాలికలకు మశూచికపు టీకాలుతీసిరి.

ఇతర వ్యయములు

న్యాయస్థానములకుగాను ౩౯ వేల పయిచిల్లర జైళ్లపయిన వ్యయములు రు ౧౬౮౬

శ్రీ తాలూకదారుగారు

మాలుగుజారి కార్యదర్శిగారగు వీరు గురుగుంటసంస్థానమునకు వెళ్లిచూచిరి. కోర్టాఫువార్డ్సు నాజంగారు ౬౬ దినములు దౌరాచేసిరి. సంవత్సరములో వారు దౌరాచేయవలసిన దినముల సంఖ్య ౯౦

మొత్తముమీద మాకంపబడిన నివేదిక ఉపయోగకరములగు అంశములుకలదై యున్నది.

హైద్రాబాదు ఆంధ్ర జన సంఘము క్రొత్త యెన్నికలు

పైసంఘముయెన్నికలు గతశుక్రవారము సాయంకాలము ఫీల్ఖానాలో శ్రీయుత వెంకటరంగారెడ్డి, హైకోర్టువకీలుగారి గృహమందు జరిగెను, సుమారు ౨౫మంది హాజరైరి. శ్రీయుత నారాయణరెడ్డిగారు కార్యదర్శి నివేదిక చదివినిపించినతర్వాత క్రొత్త యెన్నికలు జరిగెను ఈ యెన్నికల ఫలితముగా యీక్రింది కార్యనిర్వాహక వర్గ మేర్పడెను

అధ్యక్షుడు కొండా వెంకట రంగారెడ్డిగారు
ఉపాధ్యక్షుడు బూర్గులరామకిషన్‌రావుగారు
కార్యదర్శి ప యర్ణ శర్మగారు
సహాయ కార్యదర్శి- శ్రీనివాసరెడ్డి గారు
పాలకసభ్యులు–౧౧మంది గలరు.

ఈయెన్నికల తర్వాత యిటీవల హైకోర్టు న్యాయమూర్తి పదవి నలంకరించిన ఆంధ్రుడగు శ్రీయుత లక్ష్మారెడ్డిగారికి అట్‌హోం చేయుటకు నిశ్చయింపబడెను,

---

తీసివేయబడిన రైల్వే కార్మికులకు ఉద్యోగములు

వి వి గిరిగారి ప్రయత్నములు

వి వి గిరిగారు

లాలాగూడ వర్కుషాపులోని ౨౭౬ కార్మికులకు ఇంటికో పజాపిరిగదా! ఆదేవిషయమును సంప్రదించుటకు రైల్వేకార్మిక సంఘాధ్యక్షులగు, వి. వి. గిరిగారు మద్రాసునుండి, క్రైస్తవ సికింద్రాబాదుకువచ్చిరి వీరు, నిజాం రైల్వే ఏజంటుతోను, రైల్వేబోర్డు డైరెక్టరుతోను, కార్మికులనుగురించి ముచ్చటించిరి తీసివేసిన కార్మికులకు పనియియ్యుడనియు, రైల్వేలోగాకున్న రోడ్డుమెకానికల్ ట్రాన్సుపోర్టు శాఖలోనైన వారిని చేర్చుడనియు, అందుకుగాను యింకా ౨౦౦ బస్సులను యెక్కువగా తెప్పించుడనియు కోరిరి రైల్వే ఏజంటు గిరిగారికి నమ్మకముజెప్పుచు, కార్మికులసామర్థ్యమునుబట్టి బస్సు కండక్టరును, డ్రైవర్లు పదవులకును వారు దరఖాస్తులను యిచ్చుకొన్నచో మంజూరుచేతుమని, చెప్పిరి గిరిగారు యింకా రెండురోజులు సికింద్రాబాదు కెయిటింగు రూములో నుందురు.

ఇండియా ప్రభుత్వపు మంత్రిగారు హైద్రాబాదులో దిగుట

ఇండియా ప్రభుత్వమునందు పరిశ్రమలు, కూలిపనివారు–శీటి సంబంధముగల విషయములలో మంత్రియగు సర్. ఫ్రాంకు నాయిస్ గారు విమానములో మైసూరుకుపోవుచు మార్గమధ్యమున హైద్రాబాదునగరము చూడవలెనని ౧౭ వ ౧౩౪౫ ఫ నాడు యీ హైద్రాబాదునగరమునకుదిగిరి గిరిక యొంపిరలో ఆఫీసరులు స్వాగతమిచ్చిరి అందు సర్ అక్బర్ హైదరిగారు ముఖ్యులు వారు యిక్కడి అనేక సంస్థలను గూచి మెచ్చుకొనిరి మొదట వారు ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనము ఉండు స్థలమును, అక్కడి భవనములను హైదరిగారితోను, మెకంజీగారితోను పోయిచూచిరి. వారికిభవనములప్లానును గూర్చి యన్నియు వివరించబడెను. వారు చాల మెచ్చుకొనిరి తర్వాత వారు సర్ అక్బర్ హైదరి, టి జె టాస్కరు (మాల్గుజారి మంత్రి, నవాబ్ రహ్మాన్ జంగ్ బహదర్ (పరిశ్రమలశాఖ కార్యదర్శి.) గారలతోపోయి గృహపరిశ్రమాలయమును, పారిశ్రామిక పరిశోధనాగారమును చూచి అక్కడజరుగు పనులను, ముఖ్యముగా కౌశేయమును, యంత్రముతోగాక చేతితో తయారుచేయు విధమును మెచ్చుకొనిరి అని ప్రభుత్వప్రకటన శాఖవారినుండి తెలిసినది ఆదేరోజు నాయిస్ గారికి విందుకూడ చేసిరట

ప్లేగుగల స్థలములు

ఈక్రింది భాగములలో ప్లేగుయున్నదని ప్రకటనశాఖవారు తెల్పుచున్నారు.

ఖైరతాబాదు, బేగంబజారు, మొఘల్‌పురా, పుల్లాసుబజారులోని కొత్తబజారు, సాహ్యామియాబావిడి. (క్లాక్‌టవర్‌బజారు)- మలక్‌పేట్, అఫ్జలి, (మొగల్‌పురా).

రైతులకు తెలియని భాషలో సహకారోపన్యాసము

సహకార దినోత్సవ విశేషములు

ఆరోగ్యవారము వైభవముతో జరుగుట

జపాను వాడెల ప్రదర్శనము

ఆరోగ్యవారము

మెదకులో మూడవ పర్యాయము ఆరోగ్య వారము ౨-౨-౧-౧౩౪౫ మొదలు ౨౬-౧-౧౩౪౫వరకు జయ ప్రదముగా జరిగినది. ఈసంవత్సరం ప్రతి సంవత్సరముకంటె విశేష మేమనగా ప్రభుత్వము యొక్క వివిధశాఖల యున్నతాధికారులు వచ్చుట. శ్రీ సుబేదారు గారు [మెదకు] తాలూక్దారుగారు హాజెన్సు క్రొత్తజాదారగార్లు మున్నగువారు ప్రేక్షకులుగ నుపన్యాసకులుగా యుండిరి. సుబేదారుసాబ్ గారు ప్రారంభోత్సవము జరిపిరి.

స్కౌటు సంఘములు

ఆరోగ్యవారమందలి వివిధములగు పనులలో ముఖ్యముగా పాల్గొని వానిని జయప్రదముగా నిర్వహించినవారు స్కౌట్లు ముఖ్యముగా వారు గ్రామపారిశుధ్య ప్రచార సంబంధమున చాలా ప్రశంసనీయమైనపనిని పోయిన రెండు పర్యాయములు నిర్వహించిరి. కాని యీసంవత్సరము ఏకారణమునవో వారు పట్టణమందలి చిన్న సందులలోని కొలువలు మున్నగువానిని ప...లను బాగుచేసి అక్కడివారికి పారిశుధ్య విధానము బోధించుటకు బదులుగా రోడ్లప్రక్కగా యున్న మునిసిపలు కాలువలను బాగు చేయుటకు నియమింపబడిరి. మ్యునిసిపలు కాలువలను శుభ్రపరచు బాధ్యత ప్రజలనుండి పన్నులు వసూలు చేయు మునిసిపాలిటీ వారిపై యున్నది... అట్టికాలువలను ఆరోగ్యవార సందర్భమున మైన శుభ్రముగా యుంచకపోవుటకు మ్యునిసిపాలిటీవారు చెప్పు కారణమేమో కాని ఆరోగ్య వార కార్యదర్శియు స్కౌటుసంఘ కమీషనరునగు శెన్నైటుకారగారు స్కౌట్లచే లోకల్ఫండు మురికి కాలువలు దీయించుటచేతనే గ్రామపారిశుధ్య ప్రచారమునకు పాల్గొని పని చేయుటకు నియమింపబడిన కొందరుకులీన యువకులు యీ కార్యమునుండి విముఖులైరి.

స్కౌటుసంఘము ... పారిశుధ్య ప్రచారసందర్భమున ... ప్రశంసనీయముగా పనిచేసిరి. ఉస్మానియా హైస్కూలు స్కౌట్లు యీ పారిశుధ్య విషయమున పని చేయకపోవుటకు కారణముమాత్రము నాకు తెలియదు.

ఆరోగ్య సాంఘిక, నాటకములు

బాలురచే ఆరోగ్య సాంఘిక నాటకములు నాలుగురోజులు ప్రదర్శింపబడినవి. ఉస్మానియా స్కౌట్లు ఉర్దూభాషలో చక్కని నాటకమును ప్రదర్శించిరి.

ఖేలనములు

౨౨వ తేది నాడు స్కూలు గ్రౌండ్సులో స్కౌటు విన్యాసములు ఖేలనములు జరిగినవి. అధికారులందరు విచ్చేసి వీక్షించిరి.

సినిమా, ల్యాంటరన్ లెక్చర్సు

స్కౌట్సుపనితర్వాత ప్రధానస్థాన మాక్రమించినది సినిమా, మ్యాజిక్ లాంటరన్ లెక్చర్లు. ... సెంట్రలు ... ల ...డిపార్టుమెంటువారిచే పంపబడిన ... సినిమా ... కారు ... బొమ్మలు ప్రదర్శించిరి ...

[స్వ వి] మెదకు ౨౫-౧-౪౫

పటిరోజు ప్లేగును గూర్చి రెండవరోజు మలేరియా మూడవరోజు క్షయవ్యాధి నాల్గవరోజు కలరా మశూచి మున్నగువానిని గురించి బొమ్మలు ప్రదర్శింపబడి యుపన్యాసములు డాక్టరు దేవు గారిచే యొసంగబడెను. అంతేగాక వ్యవసాయక పశువర్ధక బొమ్మలు కోళ్లపెంపకమునకు సంబంధించిన ఫిల్ములు గూడ ప్రదర్శింపబడెను.

ప్రదర్శనములు

నైజాం గవర్నమెంటువారి నేత అద్దకపు పనులు నంగారెడ్డిశాఖవారి ప్రశంసనీయమైన అద్దకపుపనులను నేత పనులను ప్రదర్శించిరి. పెటిల్ మగ్గములు ప్రదర్శింపబడెను. కాని అందు వాడబడిన నాడులు కమర్లు మాత్రము జపానుదేశపువస్తువులు. విదేశ వస్త్రములనుండి ఎట్టినుండి లేఖ...మట... కర్పడిన మగ్గములు తమనాడే ... విదేశముల నాశ్రయించవలసివచ్చిన అట్టి మగ్గములను పాలించిన యుద్యోగమే ... నగుచున్నది. కావున ముందునుండి మనదేశమున నాడీలుతయారుచేయించి వానినే వాడవలెను. అంతవరకు బొంబాయియందు తయారు కాబడు నాడీలువాడిన మంచిదని సూచన.

హైద్రాబాద రాష్ట్రమందలి చేతిపనుల (కాటేజి ఇండస్ట్రీస్) ...డలు ప్రదర్శించబడినవి. అందు బీదరునందు తయారు చేయబడిన పంచలోహపు వస్తువులు చాలా బాగుగా యున్నవి. అవివిమిష... ద్వారా చేయబడిన వస్తువుల కెంతమాత్రము తీసిపోవు. వ్యవసాయ ప్రదర్శనమున అనేక యినుపయంత్రములు రసాయనికయెరువులు ప్రదర్శింపబడి రైతులకువాని యుపయోగము బోధింపబడినది.

దేశమునకు స్వతంత్రముగా మిగిలియున్న యీయొక్క కర్తవ్యము యంత్రములయొలవమన విశేషము ... కావలసిన మర్దిత సంస్కరింపబడును గాక.

... ప్రదర్శనము ... పశు ప్రదర్శనము [పశు] జరిగినవి.

యోగ వ్యాయామప్రదర్శనము

ఈసంవత్సరము నూతనముగా యోగ వ్యాయామప్రదర్శనము కార్యక్రమమున చేర్చబడినది. మెదకు యోగ వ్యాయామ మండలివారు యోగాసనములు ప్రదర్శించిరి. వాని యొక్క లాభములను వివరించుచు యుపన్యాసమియ్యబడెను.

ఎలుకలు

సంఘమువారు ఏర్పాటుచేసిన ... బోనులద్వారా పట్టుకొనబడి సుమారు ౬౦౦ ఎలుకలు చంపబడెను.

బహుమతులు

పోటీలయందు పాల్గొని శుభ్రముగా యుంచిన కుటుంబములకు హోటళ్లకు పాలు పెరుగు దుకాణములకు బహుమతులియ్యబడెను. జడ్జీలచే నిర్ణయింపబడిన మేరకు పశువుల యజమానులకు మంచిబోర్లకు ఆరోగ్యవంతుల గుర్రములకు బహుమతులియ్యబడెను. నాటకములందు చక్కగానటించిన నటులకు ఖేలనములయందు జయించిన బాలురకు మెడల్సు బహుమతులు యియ్యబడెను.

కార్యక్రమపట్టికయందు చేర్చబడియు కాలమునజరుపకకాలము యొక్క మూల్యము అందరికి తెలుపక యోగాసనములు ప్రదర్శించునప్పుడు జరిగినవి. కావున అన్ని ప్రదర్శనములకు ఒకే పరిశీలనమ...డీలు అప్రదర్శనమునకు రాజాలకపోవుటచే [కాలనిర్ణయము తెలుపబడని కారణమున] యోగవ్యాయామ మండలివారికి ... బహుమతియు ఇవ్వబడలేదు.

మెదకుచుట్టు ప్లేగు మూగుచున్న యీసమయమున ఇక్కడ ఆరోగ్యవారము జరుగుట శుభావహము. పౌరులు ఆరోగ్యవారపు ... దగ్గర నేర్చుకొనినసంగతుల విస్మరించక ఆయురారోగ్య సౌభాగ్యముల నలరారుదురు గాక.

సహకార దినము

౨౭వ తేదినాడు సహకారదినము (స్కూల్) హైస్కూలు హెడ్మాస్టరుగారి యధ్యక్షతను జరిగినది. పెక్కురు ఉపన్యసించిరి. కాని యొక్క యుపన్యాసముకూడా రైతులకు తెలిసిన తెలుగుభాషలో జరుగలేదు. ఇది రైతుల లబ్ధికొరకు నాడు చేయబడిన విధములో రైతులకు స్థానములేదు.

తుదకు ప్లేగు టీకాలువేసిరి

టీకాలయెడ గ్రామస్థుల భయమును పోగొట్టుటకు ఉపాధ్యాయుని యత్నము

ఆరోగ్యవారము

(స్వీయ విలేఖరి)

సంగారెడ్డిపేట ౨౮-౧-౧౩౪౫

ఈ గ్రామములో ప్లేగు వ్యాధివలన కొందరు గ్రామ ... ప్రదేశమున ... మురి... రేగనున్నారు. రవామగాని ౨౫ దినముల క్రితమున సంగారెడ్డినుండి డాక్టరుగారొకరు వచ్చి దాదాపు మూడువందలమందికి టీకాలను వేసి వెళ్లియుండిరి. మరల ఉ. అజారు శుక్రవారమునాడు సంగారెడ్డినుండి శ్రీమాన్ వి ఆచార్యులు యం. బి. బి. ఎస్. గారు మెదకు జిల్లాయందు ప్లేగువ్యాధి ప్రబలుటవలన టీకాలుతప్పక వేయవలెనని సివిల్ జిల్లానుండి ప్రత్యేకముగ ఆదేశపనిమీద వచ్చియుండిరి. వారొకరోజు చినతగుగా గ్రామస్థులు టీకాలను తీయించుకొన్న జ్వరమువచ్చునని కొందరు, శరీరము నొప్పులగునని మరికొందరు, చెయిలేవనియనని వేరొకొందరు భయపడుచు నింట్లోనుండు బహు... టీకలాక ... దిగ ... వరకు ... టీకాలు ... పోవుటచే గవర్నమెంటుస్కూలు హెడ్మాస్టర్ అగు శ్రీమాన్ కే. వి. నృసింహాచార్యులు గారు స్కూలుకు వదలి ... ఆరోగ్యసభ ... గ్రామస్థులకం... స్కూలు ... లచే ఏలిపించి ఆస్థాన శ్రీమాన్ ఆచార్యులు డాక్టర్ గారినే యధ్యక్షులుగా ... ఆ ... యస్. ఆచార్య ... మిషన్ హాస్పిటల్ డాక్టరీ జి. యం. ... శంకరంపేటగారు ... ఎస్. ... గారు ప్లేగువ్యాధి ... ప్రవేశించుటను గూర్చియు దానివలన నష్టములనుగూర్చియు చాలా ... గ ఉపన్యసించిరి. ఆటుతరువాత పండిత ... గయ్యరశాస్త్రిగారును వేదపురాణ శాస్త్రములద్వారా యారోగ్యమును గూర్చియు ... వృద్ధమును గూర్చి యుపన్యసించిరి. బి. వి. రాజేశ్వరరావుగారు టీకాలను తీసుకొను విషయమునే ప్రోత్సహించిరి. అధ్యక్షులుగారును తమ వ్యాఖ్యానములతో శ్రోతల నానందింపజేసిరి. మొత్తముమీద సభ ... గంటలకాల్గి ... కలను ... ... నేటివరకు సుమారు మరల నాలుగువందల జనమునకు ప్లేగు టీకాలను తీసిరి.

మెదకు స్కౌటు పందెములు

మెదకు సుభాయొక్క మూడవ స్కౌటు పోటీలు ౧౭-౧౧-౩౫/౧౨-౧-౪౫ ఫ. తారీఖున మెదకులో మిషను బడి ఆటస్థలమున జరుపబడెను. మెదకు గ్రామపు స్కౌటు ట్రూపులు, అనగా పదకొండుజట్లులు, పాల్గొనియుండెను. పోటీల నిబంధనలను, తదితర వివరములను, సుభాలోని వేరువేరు ట్రూపులకు ఈ తేదీకి ముమ్మారు నెలలకుముందే పంపబడెను గాని వాటిలో నొక్కటయైనను పందెములకు రాలేదు.

ఉదయము ౭ గంటలకు, పోటీదారులందరును కూడియుండ, జిల్లా స్కౌటుకమీషనరు శ్రీ రెండు జే. జీ. జెన్నెటుదొరగారు, జండా నెత్తుటతోను, స్కౌటు ప్రార్థనతోను, కార్యక్రమము ప్రారంభించిరి. ఈ సమావేశమైన వెంటనే పోటీదారులు వివిధ విషయములలో పరీక్షింపబడిరి, కలగుడ్డలుచుట్టుట, రాజ్యపు జండాలిచ్చుట, స్కౌటువనక, గాయమునకు కట్లు కట్టుట, జండాలతో వార్తలంపుట, విరిగిన ఎముకలకు చికిత్సలుచేయుట, ఈత, వీటిలో స్కౌటులు పరీక్షింపబడిరి. స్కౌటు నగర, కంపను, ప్రేపెలికట్టుట, వీటిలో గ్రామచిత్రము, ప్రజారోగ్యపు పనులు గ్రామములను వివరించుట, వీటియందు రోవర్లు పరీక్షింపబడిరి. ఈపరీక్షలన్నియు ఉదయ సమయమున ముగిసెను.

మధ్యాహ్నము ఒకటికి స్కౌటులందరును సమావేశమై, తమ వార్షికోత్సవమును స్మరించినవి [illegible] స్కౌటు పనుల ప్రదర్శనము గడంగిరి. అర్ధగంటలో, పందెముల స్థలమంతయు, స్కౌటులు నిర్మించిన, వివిధవస్తువులతో నిండిపోయెను. డేరాలు, గుడిసెలు, వంతెనలు, క్యాంపు సరుకులు, నిర్మింపబడెను. ఆట వస్తువులు చేయుట, సైకిలు బాగుచేయుట, చాకలిపని మొదలగునవికూడ చూపబడెను. ఈ ప్రదర్శనము తయారు, చూపరులకు అత్యద్భుతమైనదై, అందరి యాకర్షణ, మిగుల జయప్రదమై నొప్పెను.

[illegible] మంట వేడుకలు ప్రారంభింపబడెను. [illegible] ప్రదర్శించువారును ప్రేక్షకులకై [illegible] విమోచనల తిమాషాలుజేసిరి. ఇవి స్కౌటు పాటలతో తెనొకొన్ని [illegible] ముగు, అందరికిని చాల సంతోషమును కలిగించెను.

[illegible] పరీక్షలను, మధ్యాహ్నపు ప్రదర్శనమును, సాయంత్రపు మంట వేడుకలను [illegible] మార్కులు [illegible] మెదకు రోవర్ ట్రూపువారు [illegible] మార్కులు పొంది ప్రథములైరి. క్రొత్తగ నేర్పడిన ప్రథమోపచ్ఛదముల వారందరిలోను గరళ ట్రూపురోవర్లు [illegible] ద్వితీయులైరి.

స్టాఫ్ స్కౌటు పోటీలకై మెదకు పట్టణపు స్కౌటుమాత్రము పాల్గొనవచ్చును. మిషనులోని ఆ స్కౌటు ట్రూపులవారును దీనికి పోటీజేసిరి. సంవత్సరములో ప్రతి ట్రూపువారును సంపాదించిన స్కౌటు పతకముల కొరకును, వారుచేసిన ఇతరపనులకును, వారివారి గ్లౌజ్ రామలకును, ఆదివారములో కొంచెము ముందుగ, మార్కు లిచ్చియుంటిమి. వాడు జరి [illegible]

తహసీల్దారు నెదిరించిన నేరము

అదాలతులలో మజుప్రకారమేను, కాని [illegible] తొలగించబడెను.

[illegible] తహసీల్దారు [illegible] రెండవ తాలూకాలలో [illegible] నేరము [illegible] న్యాయస్థానమున విచారింపబడెను. కాని న్యాయమూర్తి నిందితుల [illegible] నిందితులు [illegible] నిందితులను పదవినుండి తొలగించిరి.

—రహబర్

ఇందూరులో గ్రంథాలయస్థాపనము

ఓ సగ్గులు సూబాయొక్క సూబేదారుగారి అధ్యక్షతన, ౨ వ తేది గురువారమునాడు ఇందూరులో గ్రంథాలయస్థాపనము జరిగెను. అధ్యక్షులు [illegible] పండిత నారాయణరావుగారి ఉపపాదనానంతరము ప్రారంభోత్సవము జరుపబడెను. ఆపై [illegible] చదువబడెను. [illegible] ఉపన్యాసానంతరము అధ్యక్షుల కోపన్యాసము కృతజ్ఞతావందనములతో సభావ్యవహారములు ముగిసెను.

[illegible] స్కౌటు ప్రదర్శనములకును, మంటవేడుకలకును [illegible] మార్కులకూడ వాటికి కలిపి, మొత్తమేయగా, మెదకు ౭వ ట్రూపువారు గెలిచినవారైరి.

వాటి యొగద ముఖ్యవిషయముల గూర్చి చెప్పవలెను, గ్రామమందలి ఉద్యోగస్థులలోను, పుర ప్రముఖులలోను, పాలమూరు సాయంత్రపు పనులను [illegible] తెలిపికొనవలెను. స్కౌటుల విశేష క్రియలు వారి హృదయముల నాటుకొనెను. ప్రత్యేకపు జిల్లాస్కౌటు కమిషనరు రెవరెండు ఎస్. [illegible] దొరగారునచ్చి పరీక్షకులుగనుండి సాయపడిరి. సాయంకాలమున స్కౌటులను, ప్రేక్షకులను, జెన్నెటు దొరసానిగారు, ఎప్పటివలె, దయతో ఫలాహారములు సొసగిరి. మంట వేడుకలయింత వెనెం [illegible] ట్రూపు [illegible] కోరవీర పతకములను, సుభా జాబు [illegible] జండాలను, [illegible] బహుమానముల వెండికప్పును ఇచ్చి ఎల్లరను సంతోషపెట్టిరి. అంత, సెక్రెటరిగారు లేచి, వాటి పనులన్నిట నంత ముఖ్యముగ జరుగుటకు కారణభూతులైన పాన్నెటు సతిగారికిని, జెన్నెటు సతిగారికిని, పెద్దలు మిషనరీగారికిని, జెన్నెటు దొరగారికిని, పరీక్షకులకును, స్కౌటుమాష్టర్లకును, పాట్లలకును, ప్రేక్షకులకును తమ కృతజ్ఞతా వందనములర్పించి, కార్యక్రమము ముగించిరి.

మెదకు ౨౧-౧౧-౩౫. ఇట్లు డి. నూర్యరావు, స్కౌటుపోటీల కార్యదర్శి.

వసంతకుసుమాకరము

ఇది [illegible] కలిగెడివ్యాధులు అతిమూత్రము, మధుమేహము, రాచపుండ్లు రక్తకాస, శ్వేతరక్తప్రదరములు, చతుర్విధసంస్కారలు, కండ్లు కాళ్లుమంటలు, నిమంపట్టకపోవుట, నరముల బలహీనత బోనడచి, ఆయుర్వృద్ధి, కాంతి, బలము, [illegible] సంతానము కలుగజేయును. ఇందు బంగారము, మంచిముత్యము, కస్తూరి మిశ్రముకొండినది. తు॥ కి రూ. 24-0-0

శతపుర కృష్ణార్భక సింధూరము

ఇది సమస్త క్షయలు, రక్తకాస, బహుమూత్రము, మూత్రమందు గుళ్ళముపోవుట, మధుమేహము, నిస్త్రాణబోనడచి నరములకు బలమును కలిగించును ఇది గ్యారంటీగా క్షయ, అతిమూత్రములను నివారణజేయును. తు. ౫ రూ. 12-0-0.

మాకౌషధములుగాని, గ్రంథములుగాని కోరువారు వ్యాధిని తెలిపినయెడల తగినఔషధ ప్రకటనమును వ్రాసి పంపుదుము. వి. పి. ఖర్చులు మీ రేర్పరించగలరు. అడ్రసు:—

శ్రీబాలసరస్వతీ ఆయుర్వేదనిలయము సికింద్రాబాదు రెజిమెంటలుబజారు నెం. ౫౩౩౫ ఆయుర్వేదశాస్త్రవిద్వాంసుడు శిరావబంగారయ్య

కావలెను

హైద్రాబాదు జీవనస్థా ప్రచారకమండలికి మంచి సమర్థుడగు ఉపదేశ ప్రచారకుడు కావలెను. తెలుగు, ఉర్దు, హిందిభాషలు తెలిసినవారుగా నుండవలెను. దరఖాస్తు పెట్టుకొనుడు. లేదా క్రిందివారితో కలిసి మాట్లాడుడు. యోగ్యతనుబట్టి జీతము యివ్వబడును.

మేనేజరు
మొజంజం జాహిరోడ్డు
హైద్రాబాదు దక్కన్

గోలకొండ కవులసంచిక

పత్రిక చందాదారులకు ఒక రూపాయమాత్రమే.

ఇక్కడికిదయ చేసి చూడుడు

"పాడైపోయినది బాగుచేయబడినది"

నేను చాలకాలమునుండి కడుపునొప్పి రోగముతో బాధపడుచుంటిని. వైద్యులు, కొన్ని ముఖ్యమైన ఔషధముల నుపయోగించితిని.

ఏ చికిత్సయు గుణ మివ్వలేదు. తుదకు హైద్రాబాదు, చార్మినారు వద్ద మైదాన్ సరకారులో నుండు పండిత మనోహరలాల్ లక్ష్మీ గారి మనోహరఔషధాలయము (జెల్ సూ. ౨/-) ను ఉపయోగించి రోగవిముక్తి నొందితిని.

(సం) అహమ్మదలీ
బేగంబజారు.

భగందరమునుండి విముక్తి

చాలకాలము నుండి నా స్నేహితుడు భగందరవ్యాధితో బాధపడుచుండెను. అతనికి చాలవిధములగు చికిత్సలు చేయబడెను. కాని గుణము కలుగలేదు. తుదకతడు హైదరాబాదు (దక్కన్) చార్మినారు వద్ద మైదాన్ ఖాన్ చౌకులో నుండు పండిత మనోహరలాల్ లక్ష్మీ గారి "మనోహర మాత్రలు. "వంధ్య ప్రభ"" అను మాత్రలు (ఖరీదు రూ. ౨/-) నుపయోగించి నెమ్మది పొందెను.

(సం) గోవిందరావు, వకీలు
ఉందాబజారు,
హైదరాబాదు (దక్కన్.)

వడ్లగిర్ని లో జుట్టుచిక్కుట

చాకలివానికి డాక్టరు మోటరుచే గాయము

(ఒక విలేఖరి)

జోగిపేట ౨౫-౧౦-౪౫ ఫ.

ప్లేగు బాధ

ఇచట సుమారు నెలక్రిందట మూషక పతనము జరిగినది. తర్వాత గ్రామవాసులలో కొంత యలజడ ప్రారంభమైనది. శ్రీ శాన్టా సాణి డాక్టరు ప్రతినిధిని పరీక్షించి, మూషకములు మరణించిన యిండ్లను శుభ్రము జేయించి ప్లేగు టీకాలను జనులకు తీసిరి. వారము దినములనుండి ౨ మరణములు తటస్థించినవి పౌరులందరు గ్రామమును వదలి యడవుల జేరి.

పాఠశాల

మాధ్యమిక పాఠశాల భవనమునందు సైతము మూషక మొకటి మరణించినది. తన్మూలమున స్కూల్ డిసట్ ఫెక్షన్ జంగినదాడి బాలురసంఖ్య నానాటికి తగ్గుచు ౨౫౦ సంఖ్యగల పాఠశాల ౨౦౦ తేది అజూర్ గురువారమునకు (ప్రజంట్) హాజరి (౫) వరకు దిగినవి డాక్టరుగారి సదాఖత్ ననుసరించి ౨౫ వ తారీఖు మొదలు పాఠశాల పెండు వారములు మూయుటకనుమతి విద్యాశాఖ జిల్లాధికారి దఫ్తరమునుండి వచ్చినది తదనంతరము ప్రధానోపాధ్యాయులు పురబాహ్యమున ఒక్కొంటి తేర్పాటుగావించి మాధ్యమిక తరగతులబోధనకై యత్నించెదనని తెల్పినట్లు వినుచున్నాము.

క్లాక్ టవర్

ఉస్మానియా క్లాక్ టవర్ నిర్మాణ మతిమందముగా జరుగుచున్నదట నారాయణ శెట్టిగారు పట్వారి నారాయణగారికీపని నిర్మాణి చేయుచున్నారు నిర్మాణకార్యమునందు కమానులు నలువైపుల రమణీయములుగా నిర్మింపబడి దాటిల వాయువల్ల పోస్టు ప్రకటితమైనది.

వైద్యాలయము

వైద్యాలయము నూతన పద్ధతిప్రకారము నిర్మింపబడినది ఆ మీను కచేరి నిర్మింపబడుచున్నది.

మోటరు టక్కర్

డాక్టరుగారు మోటారు టక్కర్ జరిగి యొకరజకుడు గాయపడియుండెను. దైవానుగ్రహమువలన డాక్టరుచేయు వైద్యోపచారముల చే స్వస్థుడయ్యెను.

వడ్లగిర్నిలో మరణము

మాల స్త్రీ వడ్లగిర్ని పట్టాలలో పనిచేయుచు తలవెంట్రుకలు చిక్కి ఆకస్మికమృతి చెందెను.

గోలకొండగ్రంథాలయము

మా ఊరు

(గ్రంథకర్త పాలపర్తి ఆంజనేయులుగారు. కృష్ణాజిల్లా కోఆపరేటివ్ ఫెడరేషన్ వారి ప్రచురణము. పుటలు ౧౪౯. వెల కల్దారు మూ ౦-౩-౦లు.

ఇది "నాగయ్య" అనుకల్పిత దేశభక్తుని చరిత్రయనవచ్చును. నాగయ్య బీ. ఏ. చదివిననూ, పోలీసులకు తహసీల్దార్లకు దాసానుదాసుడై తనకొడుకును సర్కారీనౌకరికై ప్రయత్నించుచు ప్రోద్బలము చేసిన రామయ్యఅను తండ్రిమాటను నిరాకరించి సుశీలఅను తనభార్యతో గ్రామజనులసేవ జేయుట, తత్ఫలితముగా నాగయ్య కాంగ్రెసుతో సంబంధములేదన్నను ప్రభుత్వమువారు జైలుకంపుట, తర్వాత గ్రామజనులు ద్విగుణీకృతోత్సాహముతో గ్రామసంఘము స్థాపించి అప్పులనుండి విముక్తులై గ్రామసంఘ మాని అదర్శప్రాయులగుట, ఇంతలో రామయ్య దివాలాతీసి పశ్చాత్తప్తుడై కొడుకుబాట కేవచ్చుట, మున్నగువిషయములు కథారూపకముగా వ్రాసి గ్రామములను అదర్శపద్ధతులపై పునరుద్ధరించు పద్ధతులను వ్రాసినారు. ఈగ్రంథము ప్రతిగ్రామములో జనులు చదివి అచరించుకొనదగినది. గ్రామజనులకొరకై యిట్టిగ్రంథములింకను అనేకములు కావలసియున్నవి.

భారత దేశస్థితిగతులు.

గ్రంథకర్త దిగవల్లి వెంకటశివరావుగారు. ౭౫ పుటలు, వెల ౨ అణాలు కల్దారు.

ఇది ఒహకారవసు నిలయోద్యమములోని రెండవభాగమే. ప్రత్యేకముగా కూడ ముద్రించినారు వెల రెండణాలుమాత్రమే పెట్టినారు. ఈగ్రంథముల వందవందలుగా ప్రతిపల్లెకు లో పంచిపెట్టుట విద్యావంతుల కర్తవ్యము.

ఆంగ్లరాజ్యాంగము.

గ్రంథకర్త దిగవల్లి వేంకటశివరావుగారు. ౩౦ పుటలు, వెల కల్దారుఅణా మాత్రమే.

ఇందు ఇంగ్లాండు, స్కాట్లాండు, ఐర్లాండు అనుదీవులు. (మనలను పాలించు ఇంగ్లీషువారి స్వదేశము) అందు రాజ్యాంగపద్ధతి యెట్లుండినది తేటతెనుగుమాటలలో, వర్ణింపబడినది. మనదేశములో ఇంగ్లీషువారు రాజ్యాంగ సంస్కరణములు ఎప్పుడును చేయుచుందురు. మనకువారు ప్రసాదించు రాజ్యాంగ పెట్టెది వారిదేశములోని రాజ్యాంగ పెట్టెది ఈ రెంటితారతమ్యము తెలిసికొనుటకీ గ్రంథము చదువవలెను పార్లమెంటు ఎన్నికలెట్లు జరుగును, పార్టీలననేమి, క్యాబినెట్టననేమి. మంత్రివర్గమువారి అధికారములెట్టి, తమిరాజుగారి స్థానమెట్టిదియును విషయములు సంక్షిప్తముగా వర్ణింపబడినవి.

రాజు జార్జిసార్వభౌములు. మనదేశములో గూడ ఇంగ్లీషువారి యధీనములో వందలకొలది రాజులున్నారు. మన హైద్రాబాదు అందులో మిన్న. మనరాజులందరు పారతంత్ర్యులు. ఇంగ్లీషుప్రభుత్వము చెప్పినట్లు వినవలసినవారే ఇట్లుండినను అనేకరాజుల నిరంకుశత్వము, లీలావిలాసము, వారిఖర్చులు, వారివేషములు, వారిదర్బా, వారిదబ్బా, వర్ణింపనలవికాదు. అప్పుడప్పుడు ఇండూరు, నాభా వంటివారికి బ్రిటిషు వారు ప్రాయశ్చిత్తము చేయుచునే యుందురు. కాని బ్రిటిషు దీవులరాజును మనకు సార్వభౌములునుఅగు చక్రవర్తిగారికి తమదేశములో స్వతంత్రాధికారము లేదు. పార్లమెంటువారి తీర్మానములపై దస్కతు పెట్టవలసినవారే. వారి సొంతఖర్చులకు "సర్ఫుఖాస్" ఏర్పాటు చేసినారు. అదితప్ప వారు ఖజానానుండి ఎక్కువ వాడుకొనుట కధికారము లేదు. ఈగ్రంథములో అంగ్ల న్యాయస్థానములు, ప్రివీ కౌన్సిలు బ్రిటిషు ప్రజలహక్కులు మున్నగునవి వ్రాయబడినవి.

మాగ్నా కార్టానాటినుండి ప్రజలు స్వతంత్రతమునకై యెట్లుపోరాడినది నిరంకుశులగు జేమ్సును యెట్లువెళ్లగొట్టినది చార్లసు యెట్లు తలకొట్టినది విలియంఆరంజిని యెట్లు అహ్వానించినది మూడవ జార్జియెట్లునిరంకుశత్వమును పునస్థాపనము చేయబూనినది హ్యాంప్డన్ వంటవారి స్వాతంత్ర్య ప్రయత్నము మున్నగు విషయములుకూడ యీగ్రంథములో చేర్చి — ప్రజాస్వాతంత్ర్యచరిత్రను వ్రాసి] యుండిన యింకను బాగుండెడి, మన జనులకును గుణపాఠముగా నుండును.

పారిభాషికనిఘంటు

గ్రంథకర్త దిగవల్లి వెంకట శివరావుగారు, బెజవాడ ౨౬౨, పుటలు రమ్యమైనఆకారము వెల కల్దారు రు. ౨-౫-౦లు.

ఇందు మొదటిభాగము వ్యవహారకోశము, శాస్త్రపరిభాష.

మొదటిభాగములో న్యాయము, వ్యాపారము, వ్యవసాయము రాజకీయము, మొదలగుపదములకు తెనుగుఅర్థములు వ్రాయబడినవి, స్థాలీపులాకముగా చూచితిమి చాలపట్లు మంచిపరిశ్రమ కనబడినది. ఈ భాగములో కొన్నిపట్టులలో హిందీపదములకు తెలుగు అర్థము వ్రాయు ఈ భాగములో అక్కడిక్కడ కొన్నిపదములు సరియైనఅర్థములు ఉత్తర సర్కారులో తెనంగునచేమో సరిగా వ్రాయలేదు. "తలారి" అనునది హిందీపదమని వ్రాసినారు మాయభిప్రాయమున అదితెలుగే. "తసిలీబు" అనుపదము మేము యెన్నడు వినలేదు, తేరీజు, "జెర్జీజు — గోంటికొకై అర్థము వ్రాసినారు. జేరీజు సరియైనమాట, తేరీజు లేనిమాట.

రెండవభాగములో రసాయన శాస్త్రములు, భౌతికశాస్త్రములు జ్యోతిషాదిశాస్త్రముల లో వచ్చుపదములకు తెనుగు సమానపదముల చూపించినారు వైద్యపర్యాయపదములయుక్తినిచనునుండి తీసికొంతిపట్లు చూపించినారు. అదే విధముగ గణితశాస్త్రము, సైకాలజీ అనుదానికి సర్రజనివంటి పదములు విజ్ఞానచంద్రికామండలివారు తమపుస్తకమూలకి సృష్టించియుండిరి. అట్టిపదములు నందుగలవు.

ఈగ్రంథము విద్యార్థులకను, వ్యాస రచయితలకును గ్రంథకర్తలకును చాల ఉపయుక్తమైనది.